www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
03.08.2024
సంపుటి:2 సంచిక:290

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## శ్రీశైలానికి పోటెత్తిన వరద

- 10 గేట్లు ఎత్తి దిగువకు నీళ్లు విడుదల
- నాలుగు లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో
- ఐదు లక్షల పైచిలుకు బయటకు
- కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కృష్ణా నదిలో క్రమంగా వరద ప్రవాహం పెరుగుతోంది.. దీంతో.. కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల్లో క్రమంగా నీటి మట్టాలు పెరుగుతున్నాయి.. ఓవైపు జూరాల.. మరోవైపు తుంగభద్ర నుంచి వరద పోటెత్తడంతో.. శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద వచ్చి చేరుతోంది.. శ్రీశైలం జలాశయానికి క్రమంగా వరద ఉధృతి పేరుగుతోన్న నేపథ్యంలో.. జలాశయం 10 గేట్లు 20 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.. డ్యామ్‌కు ఇన్ ఫ్లో రూపంలో 4,82,401 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. 10 గేట్లు, విద్యుత్ ఉత్పత్తి కోసం మొత్తంగా 5,28,977 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు అధికారులు.. ఇక, పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 883.50 అడుగులుగా ఉంది.. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో 207.4100 టీఎంసీలు నీటి నిల్వ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.. మరోవైపు.. కుడి గట్టు, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. మరోవైపు.. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను తాకింది నీటిమట్టం.. 545.80 అడుగులకు నీటిమట్టం చేరడంతో క్రస్ట్ గేట్లను తాకింది కృష్ణమ్మ.. జులై 23వ తేదీన 503 అడుగుల వద్ద.. 120.89 టీఎంసీల వద్ద సాగర్ నీటిమట్టం ఉంది.. తాజాగా 546 అడుగుల వద్ద.. 198 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉంది. పది రోజుల్లో 43 అడుగుల నీటిమట్టం పెరగగా.. 78 టీఎంసీల నీరు వచ్చి చేరింది.. గడచిన 48 గంటల్లో ప్రాజెక్టులోకి వచ్చి చేరిన 50 టీఎంసీల నీరు చేరినట్టు అధికారులు చెబుతున్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- ఆ తర్వాతే.. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి
- ఎంపీ ఈటల రాజేందర్

..మిగతా 2 లో



## జాబ్ క్యాలెండర్ రిలీజ్

- గ్రూప్1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షా తేదీల ప్రకటన
- నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్
- అసెంబ్లీలో ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేయాలనే విషయాలను క్యాలెండర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసే నెల, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలనే వివరాలతో పాటు నియామకాలు నిర్వహించే ఏజెన్సీ, ఉద్యోగానికి కావాల్సిన అర్హతల గురించి అందులో పొందుపర్చారు. ఈ మేరకు జాబ్ క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్ 1 పరీక్షలు అక్టోబరులో, గ్రూప్ 2ను డిసెంబరులో, గ్రూప్ 3 నవంబరులో నిర్వహించనున్నారు.

- వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్ నియామకాల కోసం సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ విడుదల... నవంబర్‌లో పరీక్షలు.
- ట్రాన్స్‌కోలోని వివిధ ఇంజినీరింగ్ ఉద్యోగాల కోసం అక్టోబర్‌లో నోటిఫికేషన్.. వచ్చే ఏడాది జనవరిలో నియామక పరీక్షలు
- నవంబర్‌లో టెట్

..మిగతా 2 లో

### దశాబ్దకాలంగా తెలంగాణకు అన్యాయం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దం పాటు అధికారంలో ఉన్నా, నిరుద్యోగులకు న్యాయం జరగలేదన్నారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయడంలో భాగంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ పై భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సార్లు గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దు అయిందని, ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గందరగోళంగా మార్చారని ఆరోపించారు.



## బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూమి ఏది?

- కబ్జా చేసిన నేతలెవరు?
- ఎందుకు బహిర్గతం చేయట్లేదు
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**
ధరణి పోర్టల్‌తో బీఆర్ఎస్ నేతలు వేల కోట్ల ఎకరాలు కబ్జా చేశారని వార్తలు వచ్చాయని, గతంలో కాంగ్రెస్ కూడా రూ.2 లక్షల కోట్ల కుంభకోణమని ఆరోపణలు చేసిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరి ఆ భూములు కాజేసిన నేతలు ఎవరు? కాజేసిన భూమి ఏది? అనేది కాంగ్రెస్ ఎందుకు

..మిగతా 2 లో



## ఈడీ నాపై దాడులకు సిద్ధమవుతుంది

- విశ్వసనీయ వ్యక్తుల నుంచి సమాచారం
- ఈడీ సోదాలకు ఆహ్వానించేందుకు సిద్ధం
- తన 'చక్రవ్యూహం' ప్రసంగం నచ్చక పన్నాగం
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

..మిగతా 2 లో



## రాష్ట రెవెన్యూ రాబడులు పెరుగుదల

- గణనీయంగా 17 శాతం పెరిగాయి
- రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం తగ్గుదల.. కాగ్ నివేదిక వెల్లడి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
రాష్ట్రం రెవెన్యూ రాబడులు గణనీయంగా పెరిగాయని కాగ్ నివేదికలో వెల్లడించింది. 2023.24 ఆర్థిక ఏడాదిలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో విడుదల చేసింది. రాష్ట్ర జీఎస్డీపీ 2021.22తో పోలిస్తే 2022.23లో 16శాతం పెరిగిందని పేర్కొంది. రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం తగ్గిందని వెల్లడించింది. సొంత పన్నుల రాబడి గణనీయంగా 17శాతం పెరిగిందని తెలిపింది.సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగిందని, 2023 మార్చి నాటికి పూర్తి కావాల్సిన 20 ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగిందని వెల్లడించింది. రూ.2,749 కోట్ల మేర ద్రవ్యలోటు తక్కువ చేసి చూపించారని వివరించింది. ఏపీ నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదని నివేదికలో తెలిపింది. ఇళ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్‌పామ్ పథకాల నిధులు ఖర్చు కాలేదని స్పష్టం చేసింది. దళితబంధు, రుణమాఫీ పథకాలకు కేటాయింపుల్లో భారీగా ఖర్చు కాలేదని వెల్లడించింది.202223లో ప్రభుత్వం ఇచ్చిన రుణాలు, అడ్వాన్స్‌లు

..మిగతా 2 లో



## టీచర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు


- 25 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాం
- ఒకటో తారిఖునే జీతాలు ఇస్తున్నాం
- ఈ సమ్మేళనంలో రాజకీయం, స్వప్రయోజనం లేదు
- సర్కారు బడులకు ఉచితంగా విద్యుత్ ఇస్తాం
- ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య పెంచుదాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ఉపాధ్యాయులే తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్‌లు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. "25వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. 30 వేల మందిని బదిలీ చేశాం. ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు మీ ఖాతాలో పడేలా చూసే బాధ్యత మాది. ఈ సమ్మేళనంలో రాజకీయం, స్వప్రయోజనం లేదు. తెలంగాణ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది.అసెంబ్లీలో ఒకాయన నన్ను మీరు ఏడ చదివారని వెటకారం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఈ స్థాయికి వచ్చానని చెప్పా. మీ మీద నమ్మకం

..మిగతా 2 లో

## ఎన్ని నౌఖర్లు ఇస్తరు? లెక్క చెప్పండి

- జాబ్ క్యాలెండర్ పేరుతో సర్కారు మోసం
- ముఖ్యమంత్రి అశోక్ నగర్ రావాలి
- నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి
- 2 లక్షల ఉద్యోగాలు ఎప్పుడొస్తారో చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. అసెంబ్లీ వేదికగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేశారు. ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారు, నోటిఫికేషన్ విడుదల తేదీ, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలి.?, ఉద్యోగాలకు కావాల్సిన అర్హతలు, నియామకాలు నిర్వహించే ఏజెన్సీలను సైతం అందులో పొందుపరిచారు. అయితే, ఈ జాబ్ క్యాలెండర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేశారు. క్యాలెండర్‌లో ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందంటూ మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్ బోగస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్**

జాబ్ క్యాలెండర్ పేరుతో ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. 'ఎన్నికల్లో ఇచ్చిన హామీ 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి.?. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా అశోక్ నగర్‌కు రావాలి. మేమంతా మా పార్టీ నేతలతో కలిసి వస్తాం. ఇక్కడకు వచ్చి

..మిగతా 2 లో

## దానం బూతు పురాణం

- నా కొడకల్లారా తోలుతీస్తా.. నీయమ్మ
- హైదరాబాద్ లో తిరగనివ్వను
- అసెంబ్లీలో అసభ్యపదజాలం
- స్పీకర్ ఒత్తిడితో క్షమాపణ
- తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- తెలంగాణ భాష ఇంతేనంటూ దానం సమర్థన



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజు దానం నాగేందర్ దారుణమైన భాషతో బీఆర్ఎస్ సభ్యులపై విరుచుకుపడ్డారు. హైదరాబాద్ లో జరిగిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ప్రసంగిస్తున్న సమయంలో కేటీఆర్ ప్రస్తావన తీసుకు వచ్చారు. ఆ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు అడ్డుతగలడంతో ఆయన విరుచుకుపడ్డారు. " ఏయ్ .. మూస్కోవోయ్.. ఏం అనుకుంటున్నారా మీరు.. తల్చుకుంటే హైదరాబాద్‌లో తిరగలేరు. తోలు తీస్తా కొడుకుల్లారా " అంటూ విరుచుకుపడ్డారు. మీ బండారం బయటపెడ్తానంటూ దానం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోసారి ఎమ్మెల్యేగా గెలిచానని ఈ సందర్భంగా దానం నాగేందర్ గుర్తుచేశారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు మరింత తీవ్రంగా నిరసన చేపట్టారు.

**మజ్లిస్ అభ్యంతరంతో క్షమాపణ చెప్పిన దానం**

మజ్లిస్ కూడా దానం భాషపై అభ్యంతరం తెలిపింది. తక్షణమే దానం నాగేందర్ క్షమాపణ చెప్పాలని ఎమ్ఐఎమ్ ఎమ్మెల్యే

..మిగతా 2 లో



# జాబ్ క్యాలెండర్ రిలీజ్

మొదటిపేజీ తరువాయి

- నోటిఫికేషన్ విడుదల చేసి వచ్చే ఏడాది జనవరిలో పరీక్షలు
- వివిధ శాఖల్లో గెజిటెడ్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జనవరిలో నోటిఫికేషన్ విడుదల.. ఏప్రిల్‌లో పరీక్షలు
- వచ్చే ఏడాది ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల .. ఏప్రిల్‌లో పరీక్షలు
- ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ .. మేలో పరీక్షలు
- గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష వచ్చే ఏడాది జులైలో నిర్వహించనున్నారు
- ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్ విడుదల చేసి ఆగస్టులో పరీక్షలు నిర్వహిస్తారు
- డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టులకు వచ్చే ఏడాది జూన్‌లో నోటిఫికేషన్..సెప్టెంబర్‌లో పరీక్షలు
- వచ్చే ఏడాది మేలో మరోసారి గ్రూపు 2 నోటిఫికేషన్.. అక్టోబర్‌లో పరీక్షలు
- వచ్చే ఏడాది జులైలో గ్రూప్ 3 నోటిఫికేషన్ నవంబర్‌లో పరీక్షలు
- సింగరేణిలో పలు ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జులైలో నోటిఫికేషన్.. నవంబర్‌లో పరీక్షలు

**గ్రూప్ 1 సజావుగా నిర్వహించాం**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ ఐఏఎస్ లతో రెండు కమిటీలు ఏర్పాటు చేసి, వారి సూచనల్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి, 60 కొత్త పోస్టులతో మొత్తం 563 పోస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు 3 లక్షల మంది హాజరుకాగా, పరీక్ష సజావుగా నిర్వహించి ఫలితాలు ప్రకటించామన్నారు. అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

**అభ్యర్థులు కోరడంతోనే గ్రూప్ 2 వాయిదా**

'ఒక లక్షా 45 వేల 368 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలకు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ఎగ్జామ్ కు 1 లక్షా 6 వేల 2 వందల 60 మంది హాజరుకాగా, విజయవంతగా నిర్వహించాం. 32 వేల 4 వందల 10 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేశాం. అదనంగా 13,500 ఉద్యోగ ఖాళీల భర్తీకి అనుమతులు ఇచ్చాం. 11 వేల 62 ఖాళీలతో టీచర్ రిక్రూట్ మెంట్ కోసం డీఎస్సీ ఎగ్జామ్ ప్రకటించాం. జులై 18న ప్రారంభమై ఆగస్టు 5న ముగియనున్నాయి. 465 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఖాళీల భర్తీకి, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ లో 45 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశాం. పరీక్షల ప్రిపరేషన్‌కు తగినంత సమయం లేదని అభ్యర్థులు కోరడంతో ఆగస్టు నుంచి డిసెంబర్ కు గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా వేశాం. పరీక్షా తేదీలు ఒకటే కాకుండా, పరీక్షల మధ్య ప్రిపరేషన్ కు సమయం ఉండేలా అన్ని నియామక బోర్డులు ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నాయని' అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రకటించారు.



# టీచర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు

మొదటిపేజీ తరువాయి

లేక గుంటూరు పోయి వాళ్లు చదువుకోవచ్చు. నాకు మీ మీద పూర్తి నమ్మకం ఉంది. గతేడాదికంటే రెండు లక్షలకు పైగా అడ్మిషన్లు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గాయి. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవం అని తల్లిదండ్రులు భావించాలి. అందుకు అందరం కలిసి కృషి చేయాలి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమిస్తాం. పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తాం.. ఆ బిల్లు ప్రభుత్వమే చెల్లిస్తుంది. పేద పిల్లలు, దళిత వర్గాల పిల్లలు చదువుకుని బాగు పడితేనే రాష్ట్రం బలపడుతుంది. దిల్లీలో మూడుసార్లు కేజ్రీవాల్ గెలిచింది బస్తీల్లో పాఠశాలలు మెరుగుపరచడం వల్లే. మళ్లీ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉండాలంటే మీరు పేదలకు చదువు చెప్పాలి'' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరామ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దానం బూతు పురాణం

మొదటిపేజీ తరువాయి

అక్బరుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. దానం వ్యాఖ్యలపై దుమారం రేగడంతో తర్వాత ఆయన వివరణ ఇచ్చారు. తాను వాడిన పదాలు వాడుక భాషలోవేనని ఆయన సమర్థించుకునే ప్రయత్నం చేశారు. చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నన్ను కవ్వించారని.. అయినా పరిధిలోనే మాట్లాడానని చెప్పుకొచ్చారు. తాను మాట్లాడిన మాటలు సభలోని సభ్యులకు బాధ కలిగించి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నానని.. గతంలో నేను ఎప్పుడు నోరు జారలేదు. సబ్జెట్ మీద మాట్లాడుతుంటే వాళ్లే నన్ను దూషించారని ఆరోపించారు. చీఫ్ మినిస్టర్‌ను చీప్ మినిస్టర్ అన్నది కేటీఆర్ల అని.. అయినా తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ అడుగుతున్నానని అని దానం నాగేందర్ ప్రకటించారు.

**బీఆర్ఎస్ తరపున గెలిచి ఆ పార్టీనే తిడుతున్న దానం నాగేందర్**

దానం నాగేందర్ బీఆర్ఎస్ తరపునే గెలిచారు. అధికారికంగా రికార్డుల్లో ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. కానీ పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఆ పార్టీ నుంచి సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేశారు. స్వల్ప తేడాతో కిషన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఇప్పుడు ఆయన అధికారికంగా బీఆర్ఎస్ సభ్యునిగా ఉంటూ... కాంగ్రెస్ తరపున మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ పై విమర్శలు చేస్తున్నారు. కేటీఆర్ పైనా విమర్శలు చేస్తూండటంతో.. బీఆర్ఎస్ సభ్యులు అడ్డు తగలడంతో ఆయన విరుచుకుపడ్డారు.



**దానంపై అనర్హత వేటు కోసం న్యాయపోరాటం చేస్తున్న బీఆర్ఎస్**

దానంపై అనర్హతా వేటు వేయాలని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నేతలు స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయస్థానానికి కూడా వెళ్లారు. అక్కడ విచారణ జరుగుతోంది. దానంపై అనర్హతా వేటు వేయాలని బీజేపీ కూడా న్యాయపోరాటం చేస్తోంది.

# బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూమి ఏది?

మొదటిపేజీ తరువాయి

బహిర్గతం చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆయన శుక్రవారం మాట్లాడారు. ఈ విషయాలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ నేతలు కాకి లెక్కలు చెబుతున్నారని ఆయన విమర్శలు చేశారు. కాంగ్రెస్ మంత్రి ఒకరు.. భూముల విషయం అంతరాత్మకు తెలుసు అని మాట్లాడుతున్నారని, ప్రజా సమస్యలు ఇక్కడ కాక ఇంకెక్కడ మాట్లాడతారని ఆయన ఫైరయ్యారు. ఆ భూములు ఎవరు కాజేశారు? ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలు రికవరీ చేశారనేది కాంగ్రెస్ స్పష్టంచేయాలని ఏలేటి డిమాండ్ చేశారు. గతంలో ఇది రూ.2 లక్షల కోట్ల కుంభకోణమని ఆరోపణలు చేశారని, మరి సీబీఐ ఎంక్వైరీకి ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి.. అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన విషయం మరిచారా? అని చురకలంటించారు. డిసెంబర్ 23న ధరణిపై కమిటీ వేశారని, ఎప్పటి వరకు వారి స్పష్టత ఇస్తారని ఏలేటి ప్రశ్నించారు. సీఎంగా రెండో రోజే రేవంత్ ధరణిపై రివ్యూ చేస్తే.. న్యాయం జరుగుతుందని రైతులు అభిప్రాయపడ్డారని సెటైర్లు వేశారు. ధరణి పోర్టల్ ను గత ప్రభుత్వం విదేశీ కంపెనీకి అప్పగిస్తే.. ఈ ప్రభుత్వం ఎందుకు ఎంక్వైరీ చేయడం లేదో సమాధానం చెప్పాలని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఫారెస్ట్ భూములు, ప్రభుత్వ భూములు తగ్గాయని ఇప్పుడు అంటున్నారని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్ నిర్వహణను ఎన్ఐసీకి ఇచ్చే ఆలోచన ఏమైనా ఉందా? అని ఏలేటి ప్రశ్నించారు. ధరణి పోర్టల్ పై ఫోరెన్సిక్ ఆడిట్ జరిపిస్తారా? జరిపిస్తే ఎప్పటిలోగా జరిపిస్తారనే అంశంపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలని పట్టుపట్టారు. సివిల్ కోర్టు సవరణ బిల్లును సమర్థిస్తున్నట్లు చెప్పిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెంచాలని ఆయన పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలో కోర్టులకు సొంత భవనాలు లేవని, అద్దె భవనాల్లో కోర్టులు నిర్వహించడం బాధాకరమని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల్లో జూనియర్ సివిల్ కోర్టులు లేవని ఆయన వివరించారు. కేసులు సత్వర పరిష్కారం కావాలంటే జూనియర్ సివిల్ కోర్టులు పెంచాలని సూచనలు చేశారు. కోర్టుల అంశంలో గత ప్రభుత్వం వైఫల్యం చెందిందని, గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దాలని ఏలేటి తెలిపారు. ఇదిలా ఉండగా తెలంగాణ సంక్షిప్త పదం టీఎస్ నుంచి టీజీగా మారుస్తూ తీసుకొచ్చిన బిల్లును బీజేపీ సమర్థించింది.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని కాంగ్రెస్ నేతలు పదే పదే అనడం సరికాదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి విరుచుకుపడ్డారు. రీజినల్ రింగ్ రోడ్డు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నిర్మాణలలో పాటు తెలంగాణలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని ఫైరయ్యారు. కేంద్రం పదేండ్లలో రూ.8 లక్షల కోట్లు ఇచ్చిందని మహేశ్వర్ రెడ్డి గుర్తుచేశారు. దీనిపై చర్చించేందుకు తెల్లవారుజామున 3 గంటల వరకు ఉండేందుకు మేము సిద్ధమని ఏలేటి సవాల్ విసిరారు. దేశంలో లేని హామీలు కాంగ్రెస్ ఇచ్చిందని, పదేండ్లలో కేంద్రం ఇచ్చిన నిధులపై కాంగ్రెస్ మంత్రుల వద్ద ఏదైనా డేటా ఉంటే బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిసారి కేంద్రం ఏమిచ్చింది అనడం మాట్లాడటం పద్ధతి కాదని విమర్శలు చేశారు.






# రాష్ట రెవెన్యూ రాబడులు పెరుగుదల

మొదటిపేజీ తరువాయి

150 శాతం పెరిగాయి. సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఏర్పాటు చేసింది. 202223లో బడ్జెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనా. ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ.17,829 కోట్లు అందించింది. రాష్ట్రాభివృద్ధి రుణాలపై వడ్డీపై ఖర్చు తక్కువగా అంచనా వేస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను భారీగా అంచనా వేస్తున్నారు.' అని కాగ్ నివేదికలో పేర్కొంది. కాగ్ నివేదిక ప్రవేశపెట్టిన అనంతర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రానికి పేరు తెచ్చిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్ 1 ఉద్యోగాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. సవరణ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరారు. ప్రభుత్వం తెచ్చిన పబ్లిక్ సర్వీస్ నియామకలపై తెచ్చిన బిల్లులకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు తెలిపాయి. ప్రతి మండల కేంద్రంలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. నిఖత్, సిరాజ్ రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తెచ్చారని ఎంఐఎం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉండాలి వారు కోరారు.



# ఎన్ని నౌఖర్లు ఇస్తరు? లెక్క చెప్పండి

మొదటిపేజీ తరువాయి

నువ్వు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ కరెక్ట్ అని చెప్పు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 8 నెలల్లో ఒక్క ఉద్యోగమైనా ఇచ్చిందని అక్కడ ఒక్క నిరుద్యోగితోనైనా చెప్పించు. అలా చేస్తే మేమంతా రాజీనామా చేస్తాం. గతంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇచ్చిన 40 వేల ఉద్యోగాలకు సంబంధించి నియామక పత్రాలను ఇప్పుడు ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారు.' అంటూ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దానం పరుష వ్యాఖ్యలు - బీఆర్ఎస్ సభ్యుల ఆగ్రహం**

అటు, అసెంబ్లీలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలపైనా తీవ్ర దుమారం రేగింది. ఆయన పరుష పదజాలం వాడారంటూ బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దానం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సమస్యలపై మాట్లాడుదామంటే తమకు మైక్ ఇవ్వరని.. కానీ దానం అసభ్య పదజాలం వాడినా పట్టించుకోలేదని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు అసెంబ్లీలో తీవ్ర గందరగోళం నెలకొంది.

దానం వ్యాఖ్యలకు తీవ్రంగా స్పందించిన బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకొచ్చారు. ఆ సమయంలో దానం కూడా పోడియం వద్దకు రాగా.. కాంగ్రెస్ సభ్యులు ఆయన్ను వెనక్కు తీసుకెళ్లారు. ఇంత జరిగినా దానంకు మాట్లాడే అవకాశం ఇవ్వడాన్ని నిరసిస్తూ.. కేటీఆర్ సహా ఇతర సభ్యులు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే, దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యల్లో అన్ పార్లమెంటరీ వ్యాఖ్యలు ఉంటే వాటిని రికార్డుల నుంచి తొలగిస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరెస్ట్**

**– గన్ పార్క్ వద్ద ఉద్రిక్తత**

ఎమ్మెల్సీలు చేపట్టిన ఆందోళనలో ఉద్రిక్త పరిస్థితులు



నెలకొన్నాయి. జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను అసెంబ్లీ సాక్షిగా మోసం చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, కేటీఆర్ మధ్య వాగ్వాదం నెలకొంది. అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపే హక్కు లేదా.. ఇదేనా ప్రజాపాలన అని ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోలీసులను ప్రశ్నించారు. వాళ్ల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. వారిని బస్సులో తరలించారు. కాగా బస్సులోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ ఆందోళన కొనసాగించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని ఆయన చెప్పారని.. రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణకు రావాలని.. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పకుండా రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వం వెనుక బీఆర్ఎస్ పడుతుందని చెప్పారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా తప్పకుండా వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

# ఈడీ నాపై దాడులకు సిద్ధమవుతుంది

**విశాలభారతి,నేషనల్ బ్యూరో :**

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తనపై సోదాలకు సిద్ధమవుతోందని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ సంస్థలో పనిచేస్తున్న కొందరు విశ్వసనీయ వ్యక్తుల నుంచి తనకు ఈ సమాచారం అందిందని వెల్లడించారు. సాధారణంగా నే ప్రతి ఇద్దరిలో ఒకరికి తన 'చక్రవ్యూహం' ప్రసంగం నచ్చలేదని రాహుల్ పేర్కొన్నారు. ఒకవేళ ఈడీ అధికారులు సోదాలకు సిద్ధమైతే వారిని ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. కేంద్ర బడ్జెట్ 202425పై లోక్‌సభలో చర్చ సందర్భంగా సోమవారం ప్రసంగించిన రాహుల్ గాంధీ ఆరుగురు వ్యక్తులు దేశం మొత్తాన్ని పద్మవ్యూహంలోకి నెట్టివేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాభారతంలోని కురుక్షేత్ర సంగ్రామంలో కీలక ఘట్టమైన పద్మవ్యూహాన్ని, వీరమరణం పొందిన అభిమన్యుడిని ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా, మరికొందరిపై రాహుల్ గాంధీ విమర్శలు సంధించారు. అభిమన్యుడిని చక్రవ్యూహంతో ఆరుగురు ఎలా హత్య చేశారో, ఇప్పుడు దేశాన్నీ అదే చేయబోతున్నారని వ్యాఖ్యానించారు.

యువత, రైతులు, మహిళలు, చిన్న, మధ్య తరహా వ్యాపారుల చుట్టూ, దేశంలోని ఆరుగురు వ్యక్తులు చక్రవ్యూహాన్ని పన్నుతున్నారని రాహుల్ ఆరోపించారు. రాజకీయ, వ్యాపార గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేయడమే కేంద్ర బడ్జెట్ ముఖ్య ఉద్దేశమని రాహుల్ గాంధీ విమర్శించారు. దేశాన్ని బంధించిన చక్రవ్యూహం వెనుక మూడు శక్తులు ఉన్నాయన్నారు. దేశ సంపద మొత్తాన్ని కబళించాలని చూస్తున్న ఇద్దరు వ్యక్తులు మొదటి శక్తి కాగా, దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ రెండోదని అన్నారు.



రాజకీయ కార్యనిర్వాహక వర్గాన్ని మూడో శక్తిగా రాహుల్ అభివర్ణించారు. ఇవి దేశాన్ని విధ్వంసం చేస్తున్నాయని దుయ్యబట్టారు.

**వయనాడ్ ఘటన ఒక జాతీయ విపత్తు**

కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండ చరియలు విరిగి పడి భారీ ఎత్తున ప్రాణ నష్టం సంభవించడం తనను ఎంతో బాధించిందని, కుటుంబ సభ్యులను, ఇళ్లను కోల్పోయిన వారి బాధ కలచివేస్తోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇది జాతీయ విపత్తని ఆయన అభివర్ణించారు. వెంటనే సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పునర్నిర్మాణం చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాహుల్ తన సోదరి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీతో కలిసి గురువారం కొండ చరియలు విరిగిపడిన చూరాల్‌మలలో పర్యటించారు.



# కాంగ్రెస్ లోనే కొనసాగుతా

- **ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**
- **సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బండ్ల**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన కృష్ణ మోహన్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను కలవడం, తిరిగి బీఆర్ఎస్లోకి వెళుతున్నట్లు వెల్లడించడంతో కాంగ్రెస్ అప్రమత్తం అయింది. అధికార పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలు తిరిగి పార్టీ మారుతుండటంతో ఆ ప్రభావం ఇతర ఎమ్మెల్యేలపై పడే అవకాశం ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం భావించింది. దీంతో పీసీసీ నాయకత్వం బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం నిర్వహించింది. మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా విందు, రాజకీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూడా గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి గైర్హాజరయ్యారు. దీంతో గురువారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే కృష్ణ మోహన్రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో చర్చించారు. చర్చలు సఫలం కావడంతో శుక్రవారం జూబ్లీహిల్స్ లో సీఎం నివాసానికి వెళ్లి రేవంత్ రెడ్డిని కృష్ణ మోహన్ రెడ్డి కలిశారు. బీఆర్ఎస్లోకి గద్వాల ఎమ్మెల్యే వెళుతున్నారన్న ప్రచారం జరిగిన సందర్భంగా సీఎం రేవంత్ను కృష్ణ మోహన్రెడ్డి కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన కాంగ్రెస్లోనే ఉంటానని చెప్పినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలుపుతున్నాయి.


# పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- ఆ తర్వాతే.. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి**

**- ఎంపీ ఈటల రాజేందర్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

గ్రామపంచాయతీల్లో గతంలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి బకాయిలు చెల్లించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆ బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికుల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. వారి అరెస్టును ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. దాదాపు 1800 మందిని 14 వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని, వారిని వెంటనే విడుదల చేయాలని, వారి డిమాండ్స్ అన్నీ వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కాగా చనిపోయిన సర్పంచులకు ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఆదిభట్ల మున్సిపాలిటీ లోని కొంగర కలాన్ లో శుక్రవారం కలెక్టర్ కార్యాలయలోని మిని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యత పైన అవగాహనా కార్యక్రమం అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు మొదటి వారమంతా తల్లిపాల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారంటే బిడ్డకు తల్లిపాల ప్రాధాన్యత ఎంత అవసరమో తెలుసుకవాలనే అవగాహనను జిల్లా వ్యాప్తంగా కలిగించే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు తల్లిపాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో వైద్య సిబ్బందితో కలిసి గర్భిణీ, బాలింతలు, మరియు ఇతర మహిళలందరికి అవగానా కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమాధికారిణి పద్మజా రమణ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు డిడబ్ల్యూఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులు సమాజాన్ని అధ్యయనం చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు ప్రారంభం
- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఏం శ్రీనివాస్

**హైదరాబాద్, విశాలభారతి:** విద్యార్థులు తమ చదువులతో పాటు సమాజంలో అసమానతలు, ఆర్థిక అంతరాలు రూపుమాపేందుకు సమాజాన్ని మార్చేందుకు అధ్యయనం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఏం శ్రీనివాస్ అన్నారు. గోల్కొండ ఎక్స్ రోడ్ లో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతుల ప్రారంభ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏం.శ్రీనివాస్ మాట్లడుతూ సమాజంలో ఆధిపత్య వర్గాల భావాజాలం అధికార భావాజాలంగా ఉందని, బలహీన వర్గాలు, పేదలు వారికి అందాల్సిన సౌకర్యాలు దేశంలో అందడం లేదని ఆయన అన్నారు. ఒక వర్గంపై పని గట్టుకుని మరి విషప్రచారం దేశంలో చేస్తున్నారనిఅన్నారు. ప్రశ్నించడం అనేది కీలకమని ప్రశ్నతోనే సమాజం ముందుకు వెళ్తుందని అన్నారు. భారతదేశంలో పాలిస్తున్న పాలకులు తమ భావాజాలం వ్యాప్తి చేసేందుకు, విద్య, చరిత్ర, అన్ని అంశాలను వాడుకుంటున్నారని ఆయన తెలిపారు. తరగతులలో రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, శ్రీమన్,స్టాలిన్, చరణ్ శ్రీ , విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు .

# "స్వచ్ఛదనం పచ్చదనం" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

- ఈనెల 5 నుంచి 9 వరకు కార్యక్రమం
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఆదిభట్ల మున్సిపాలిటీ లోని కొంగర కళాన్ లో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాలయంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై మండలాల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛదనంపచ్చదనం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ పారిశుధ్యం, గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా జిల్లాలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని అన్నారు. ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలలోప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు పౌరులతో కలుపుకోని ప్రారంభించాలని సూచించారు. అంతే కాకుండా ఆగస్టు 5 నుండి ప్రారంభం తరువాత రోజు నుండి (ఆగస్టు 6 తాగునీరు వర్షపు నీటీ సంరక్షణ, ఆగస్టు 7 కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలు పూరించటం, ఆగస్టు 8 ఆరోగ్యం వీధి కుక్కల బెడదపై దృష్టి, ఆగస్టు 9 ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వ స్థలాలను శుభ్రపర్చడం) రోజు వారిగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేకంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దేందుకు ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రకృతి వనాలు, పల్లె ప్రకృతి వనాలలో చనిపోయిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అన్ని గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని, ప్రతి రోజు ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేసి వ్యాధులు ప్రబలకుండా స్వచ్ఛమైన త్రాగునీటిని అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం చేపట్టేందుకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులను భాగస్వాములు కావాలన్నారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలోని ఆసక్తి గల యువతను, పాఠశాలల హెచ్.ఎంలు, మెడికల్ ఆఫీసర్లు కూడా పాల్గొనే విధంగా కార్యచరణ చేపట్టాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు వారికి సబంధించిన మండలాల్లలో, నియోజకవర్గల్లలో వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ హాస్టల్ లను ఆకస్మికంగా సందర్శించి పరిశుభ్రత, త్రాగునీరు, వంట శాలలను క్షేత్ర స్థాయిలో పరిశీలించలన్నారు. అంతే కాకుండా హాస్టల్స్ లో విధ్యార్థిని విద్యార్థులకు వ్యాధుల బారీన పడకుండా వైద్యధికారులు ప్రత్యేక క్యాంపులు నిర్వహించలన్నారు. స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమం ముగుసిన తరువాత కూడా శానిటేషన్, వాటర్ సప్లై తీరుతెన్నులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మరో రెండుమూడు నెలలపాటు అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈఓ కృష్ణా రెడ్డి, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, వైద్యాధికారి వెంకటేశ్వర్ రావు, ఎస్సీ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో నాయిబ్రాహ్మణులకు మొండిచేయి

- నాయిబ్రాహ్మణ సంఘం సిద్దిపేట జిల్లాఅధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్
- కల్లబొల్లి మాటలు కాకి లెక్కలు
- బిసిలకు బడ్జెట్ అంతా డొల్లనే



**సిద్ధిపేట, విశాలభారతి:** కాంగ్రెస్ కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిందే కాకుండ కాకి లెక్కల మాదిరిగా బడ్జెట్ కేటాయింపులున్నాయని జిల్లా నాయిబ్రాహ్మణసంఘం జిల్లాఅధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు 9200 కోట్లు అంటు డొల్లాతనము బయట పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం కొన్ని కులాలాకు సంబందించిన ఫెడరేష్లను మాత్రమే కార్పేరేషన్లు చేసారని మా నాయిబ్రాహ్మణ ఫెడరేషనును కూడా నాయిబ్రాహ్మణ కార్పేరేషన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం నాయిబ్రాహ్మణ కార్పేరేషన్ ఏర్పాటు చేసి వేయి కోట్ల రూపాయలు కేటాయించి యాభై సంవత్సరాలు నిండిన నాయిబ్రాహ్మణులకు రూ. 4 వేలు ఫించన్ ఇవ్వాలని, ప్రతి నాయిబ్రాహ్మణ కుటుంబానికి కనీసం రూ . 5లక్షల రూపాయలను పూర్తి సబ్సిడీగ ఇచ్చినట్లైతే ప్రతీ నాయిబ్రాహ్మణుడు మోడల్ సెలూన్లు మరే ఇతర రంగాల షాపులు పెట్టుకుని అభివృద్ధి చెందేదుకు దోహదపడుతుందని వివరించారు.

# యడవల్లి సైదులుకు డాక్టరేట్

- నిరుపేద కూలి డాక్టరేట్ వరకు



**విశాలభారతి ,సికింద్రాబాద్:** ఉస్మానియా విశ్వవిద్యాలయం,తెలుగుశాఖలో పీహెచ్డీ పూర్తి చేసిన యడవల్లి సైదులు కు డాక్టరేట్ ప్రకటించారు. " రాళ్ళబండి కవితాప్రసాద్ రచనలు పరిశీలన " అనే విషయాన్ని పరిశోధన అంశంగా తీసుకొని పరిశోధన గ్రంథాన్ని తెలుగు శాఖ సీనియర్ ప్రొఫెసర్ డి. సూర్యా ధనంజయ్ పర్యవేక్షణలో ( గైడ్ షిప్ ) లో పరిశోధన చేశారు. రాళ్ళబండి కవితాప్రసాద్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో సాంస్కృతిక శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. వీరు పద్య కవిత్వం,వచన కవిత్వం,గేయ కవిత్వంలలో అనేక ఉత్తమ శ్రేణి రచనలు రచించారు. తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ లోని పలు ప్రముఖ ప్రాంతాల్లో అవధానంలు నిర్వహించారు. గొప్ప కవి,రచయిత,అవధాని,వక్త అయినటువంటి రాళ్ళబండి కవితాప్రసాద్ రచనల మీద చక్కని పరిశోధన చేసి,ప్రతిష్ఠాత్మక మైన ఓ యూ నుండి డాక్టరేట్ పొందినందుకు యడవల్లి సైదులును పలువురు అభినందించారు.సైదులు తల్లిదండ్రులు కూలి పని చేసుకునే నీరుపేదవారు అయినప్పటికీ తనని ఎంతో కష్టపడి చదివించారని తెలిపాడు.తన తండ్రి ఒక చిన్న పాఠశాలలో చప్రాసిగా పని చేస్తూ తనని డాక్టరేట్ వరకు ప్రోత్సాహించారన్నారని సైదులు తెలిపాడు. తెలుగు సాహిత్యంలో సైదులుకు డాక్టరేట్ రావడం పట్ల కవులు,పరిశోధక విద్యార్థి మిత్రులు,అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

# సమగ్ర సమాచారం లేకుండా వర్గీకరణ ఎలా

- డాక్టర్ మంచాల లింగస్వామి అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**సికింద్రాబాద్ , విశాలభారతి :** ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీం కోర్టు రాష్ట్రాలకు అధికారాలు ఇస్తూ తీర్పును వెలువరించిన వెంటనే తెలంగాణ అసెంబ్లీలో ఆర్డినెన్సు తీసుకొస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ మాల పొలిటికల్ జేఏసీ చైర్మన్, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటన లో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. "సామాజిక వివక్షత పునాదులుగా ఎస్సీలకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఈ ఎస్సీ రిజర్వేషన్ల ప్రాథమిక సిద్ధాంతాన్ని విస్మరించి సుప్రీం కోర్టు ఆర్థిక వ్యత్యాసం బట్టి వర్గీకరించుకోవచ్చు అని రాష్ట్రాలకు అధికారాన్ని అప్పజెప్పడం రాజ్యాంగ విరుద్ధం. సుప్రీం కోర్టు తీర్పు రాగానే ఆఘమేఘాల మీద అసెంబ్లీలో అవసరమైతే ఆర్డినెన్సు తీసుకొచ్చి తక్షణమే అమలు చేస్తామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆర్డినెన్సు తీసుకొచ్చే ముందు తెలంగాణలో మాల, మాదిగ మరియు ఉపకులాల జనాభా లెక్కలు తీయండి. తెలంగాణలో మాల మాదిగల్లో భూములు ఎవరికి ఎక్కువ ఉన్నాయి, గ్రూపు 1 నుండి మొదలుకొని పారిశుధ్య కార్మికుల వరకు ఉద్యోగాలు ఏ కులం నుండి ఎక్కువ మంది ఉన్నారు, గత పదేళ్ళలో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు, దళిత బంధు పథకం, దళితులకు మూడెకరాల భూమి పథకాల్లో ఎవరు ఎక్కువ ఆర్థికంగా బలపడ్డారు, లిడ్ క్యాపు లోన్లు ఎవరు పొందారు అనే లెక్కలు తీయండి. ఇవి అన్నీ తేల్చిన తర్వాత నువు వర్గీకరణ గురించి మాట్లాడాలి. మాదిగల ఓట్ల కోసం మాలలను విస్మరించేలా వ్యాఖ్యలు చేస్తే రేవంత్ రెడ్డి మాలల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుంది" అని అన్నారు.

# ఇది ప్రజాపాలన కాదు.. దగా పాలన

- ప్రజాభవన్ వద్ద కానిస్టేబుల అభ్యర్థుల ఆందోళన
- మాకు నౌకర్లు ఎందుకు ఇస్తలేరు..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ప్రజా భవన్ వద్ద కానిస్టేబుల్ అభ్యర్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసులు ఉన్న సీఎం ఈ రాష్ట్రాన్ని పరిపాలించొచ్చు.. కానీ నిర్దోషులమైనా మాకు ఉద్యోగాలు ఇవ్వరా..? అని ఓ అభ్యర్థి కన్నీరు పెట్టుకున్నారు. 2022 ఏడాదిలో జారీ చేసిన పోలీసు కానిస్టేబుల్ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలకు సెలెక్ట్ అయిన తర్వాత కూడా తమను ట్రైనింగ్‌కు పంపించడం లేదంటూ కానిస్టేబుల్ అభ్యర్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ అభ్యర్థి మాట్లాడుతూ.. 2022లో నోటిఫికేషన్ వచ్చినప్పుడు సెలెక్ట్ అయ్యి మెడికల్ టెస్టుల్లో కూడా క్వాలిఫై అయ్యాము. డ్రెస్ కొలతలు కూడా తీసుకున్నారు.. కానీ రేపు ట్రైనింగ్ అనంగా ముందు రోజు మమల్ని ఆపేసారు. కారణం ఏంటి అని అడిగితే మా మీద కేసులు ఉన్నాయని చెప్పారు. మా కేసులు కూడా క్లియర్ అయ్యాయి.. అయినా ఎందుకు ఆపేసారు అంటూ అప్పటి నుండి సీఎం కోసం మినిస్టర్స్ కోసం తిరుగుతూనే ఉన్నాము. మాకు ఎటువంటి సమాధానం లేదు కనీసం సీఎంను కలవనివ్వట్లేదు. ప్రతి మంగళవారం, శుక్రవారం వస్తూనే ఉన్నాము మాకు సీఎం అపాయింట్ మెంట్ కూడా దొరకడం లేదని కానిస్టేబుల్ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మరో కానిస్టేబుల్ అభ్యర్థి మాట్లాడుతూ.. ఇది ప్రజా పాలన కాదు.. దగా పాలన.. సీఎం మీద కేసుల్లేవా..? ఆయన మీద కేసులున్నా రాష్ట్రాన్ని పరిపాలిస్తారు.. కానీ మా మీద కేసులుంటే ఇలా రోడ్ల మీద తిరగాల్సి వస్తుంది. మా మీద ఉన్న కేసుల్లో మమ్మల్ని హైకోర్టు నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది. అయినా కూడా మాకు న్యాయం జరగడం లేదు. ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణికి వస్తున్నాం. ఎవరూ పట్టించుకోవడం లేదు. చాలా బాధ అనిపిస్తుంది.. లైఫ్ ఏంటో అర్థం కావడం లేదు. కుటుంబ సభ్యులకు ముఖం చూపించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజావాణికి వచ్చినప్పుడల్లా వెయ్యి రూపాయాలు అయిపోతున్నాయి. మంత్రులందరూ పవర్ లేని మంత్రులే. మంత్రుల వల్ల ఏం లాభం లేదు. ట్రైనింగ్‌కు వెళ్లేందుకు ఆగస్టు 6 వరకు మాత్రమే అవకాశం ఉంది. అప్పటివరకు న్యాయం జరగకపోతే మళ్లీ నాలుగు సంవత్సరాలు వేచి చూడాలి. మేం ఆ సమయానికి ఎలా ఉంటామో తెలియదు. అప్పుడు నువ్వు ఇచ్చిన ఒక్కటే ఇవ్వకపోయినా ఒక్కటే అని ఆ అభ్యర్థి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎక్స్‌పర్ట్స్ సూచనలు తీసుకోకుండా

# జీహెచ్ఎంసీ విస్తరణా?

- ప్రజాప్రతినిధుల చర్చించరా?
- గతంలో విలీనం చేసిన ప్రాంతాల అభివృద్ధికే దిక్కులేదు
- ఆదాయం కొల్లగొట్టాలనే ఇదంతా
- మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



ప్రజాభిప్రాయానికి భిన్నంగా, అధికారాన్ని కేంద్రీకృతం చేయాలనే యావతో కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్న స్థానిక సంస్థల విలీన ప్రక్రియను బీజేపీ వ్యతిరేకిస్తోందని, ఎక్స్ పర్ట్స్ సూచనలు తీసుకోకుండా, సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించకుండా జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడంపై మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. నాంపల్లిఇ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 15 ఏళ్ల కిందట హైదరాబాద్ శివారులోని ఉప్పల్, కాప్రా, కుత్బుల్లాపూర్ లాంటి మున్సిపాలిటీలను విలీనం చేసినా.. ఇప్పటికీ ఆ ప్రాంతాలు రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ పాలనతో అభివృద్ధి కుంటుపడిందని ధ్వజమెత్తారు. మరోవైపు హైదరాబాద్ మహానగరం మ్యాన్ హోల్ మరణాలకు, కుంగిన నాలాలకు, కూలుతున్న భవనాలకు, కాలుతున్న భవనాలకు, ట్రాఫిక్ జాంలకు, కాలుష్య కోరలకు కేరాఫ్ గా మిగిలిందన్నారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు.. నిజాం కాలంనాటి భూగర్భ డ్రైనేజీని ఆధునీకరించకపోవడం, చెరువుల పూడిక తీయకుండా, సుందరీకరణ జరపకుండా నిర్లక్ష్యం చేశాయని ఫైరయ్యారు. కేవలం ఆదాయాన్ని కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ శివారులోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను విలీనం చేయాలనే ఆలోచన చేస్తోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు. స్థానిక సంస్థల విలీనానికి ముందు స్థానిక ప్రజల నుంచి ప్రజాభిప్రాయం తీసుకోవాలని, సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా సంబంధిత పార్లమెంటు సభ్యులు, స్థానిక పురపాలక సంఘాల చైర్మన్లు, కౌన్సిలర్లతో, కార్పొరేషన్ల మేయర్లు, కార్పొరేటర్లతో విస్తృత స్థాయి చర్చలు జరిపిన తర్వాతే అడుగు ముందుకు వేయాలని హెచ్చరించారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, పౌరుల నిర్ణయాలకు అనుగుణంగా బీజేపీ తగిన కార్యాచరణతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు.



# రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

- సయ్యద్ అసదుద్దీన్ ఘన స్వాగతం పలికిన హుస్సేని

**విశాలభారతి,హైదరాబాద్:** టీఎన్జీవో యూనియన్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎన్ హుస్సేని తనయుడు సయ్యద్ అసదుద్దీన్, వారి బంధువులు సయ్యద్ నవాజుద్దీన్, మొహమ్మద్ బిలాలుద్దీన్ పవిత్ర పుణ్యక్షేత్రం మక్కా మదీనాను దర్శించుకున్నారు. అనంతరం క్షేమంగా హైదరాబాదకు తిరిగి వచ్చిన శుభ సందర్భంలో హైదరాబాద్ జిల్లా పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర మక్కా మదీనా సందర్శించిన తన కుమారుడు, బంధువులకి స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, నూతన ప్రభుత్వం అన్ని సాంఘిక సంక్షేమ కార్యక్రమంలో భారత దేశంలో మొదటి స్థానంలో ఉండాలని, ఉద్యోగులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అన్నిరంగంలో ముందుకు పోవాలని అల్లాను కోరుకున్నామని సయ్యద్ అసదుద్దీన్ తెలిపారు.



# ఢిల్లీ కేసు సీబీఐకి..

- ఆ రాష్ట్ర హైకోర్టు సంచలన నిర్ణయం
- మౌలిక వసతుల గురించి పట్టదా?
- మున్సిపల్ అధికారులకు ఇది అలవాటుగా మారింది
- న్యాయస్థానం సంచలన వ్యాఖ్యలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ఢిల్లీలోని ఓ ఐఏఎస్ స్టడీ సెంటర్ బేస్‌మెంట్‌లో మునిగి శిక్షణ పొందుతున్న ముగ్గురు అభ్యర్థులు మృతి చెందిన కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు వెల్లడించింది. ఘటన తీవ్రత, అవినీతి అధికారుల పాత్ర ఉండే అవకాశం దృష్ట్యా.. దర్యాప్తులో ప్రజలకు ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఈ దర్యాప్తు పర్యవేక్షణ కోసం సీనియర్ అధికారిని నియమించాలని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌ను ఆదేశించింది. ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసులు, మున్సిపల్ అధికారులు చెప్పిన సమాధానాలపై హైకోర్టు మండిపడింది.

మౌలిక సదుపాయాల గురించి పట్టించుకోకపోవడం మున్సిపల్ అధికారులకు అలవాటుగా మారిందని ఢిల్లీ ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులు ఎలా బయటకు రాలేకపోయారనే విషయం అర్థం కావడం లేదంటూ పోలీసులు, మున్సిపల్ అధికారులు చెప్పడంపై హైకోర్టు ధర్మాసనం మండిపడింది. ఈ కేసులో ఎస్‌యూవీ డ్రైవర్‌ను అరెస్టు చేయడంపైనా తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ''ఇంకా నయం.. ఘటన జరిగిన ప్రాంతంలో వాహనం నడిపినందుకు కారు డ్రైవర్‌ను అరెస్టు చేసినట్లుగా.. బేస్‌మెంట్‌లోకి వరద వచ్చిందని చెప్పి వర్షపు నీటికి చలాన్ వేయలేదు'' అంటూ అధికారుల తీరుపై పెదవి విరించింది.

**స్వాగతించిన అభ్యర్థులు..**

కోచింగ్ సెంటర్ ఘటన దర్యాప్తును సీబీఐకి అప్పగించడాన్ని ఆందోళన చేస్తోన్న సివిల్స్ అభ్యర్థులు స్వాగతించారు. ఈ చర్యతోనైనా వాస్తవాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నామని అన్నారు. అయితే, ఘటన సమయంలో లైబ్రరీలో ఎంతమంది ఉన్నారన్నదానిపై సమాచారం లేదని.. ఈ వివరాలు బయటకు వెల్లడించాలని డిమాండు చేశారు.



## నూతన గ్రామ పంచాయతీగా ఏక్లాస్ ఖాన్ పేట తండా

■ సంబరంలో తండావాసులు

**నడిగూడెం, విశాలభారతి:** మండలంలోని ఏక్లాస్ ఖాన్ పేట గ్రామానికి అనుబంధంగా ఉన్న గ్రామానికి తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసినట్లు శుక్రవారం ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో మండలంలో గ్రామ పంచాయితీ ల సంఖ్య 16కు చేరింది. తండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఎంపిక చేయటంతో మా చిరకాల వాంఛ నెరవేరిందని తండావాసులు సంబరాలు జరుపుకున్నారు. ప్రత్యేక గ్రామపంచాయతీగా ఎంపిక చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## 30 ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీల వర్గీకరణ

■ ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, విశాలభారతి:** 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీల వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత దున్నా శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద ఎస్సీల వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారమిస్తూ సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని వర్గీకరణ సాధించేందుకు కృషి చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ కు అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్పు భవిష్యత్తు తరాలకు విద్యా ఉద్యాగాలలో సమాన అవకాశాలు దక్కుతాయన్నారు. వర్గీకరణ సాధనకు జరిగిన పోరాటంలో అమరులైన అమరులకు ఈ విజయం అంకితం అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి తిరపయ్య కొత్తపల్లి నరహరి కొత్తపల్లి రమేష్, కొత్తపల్లి నాగేశ్వరావు,కాంపాటి రమేష్,కాంపాటి పెద్ద రాములు. జానమ్మ,లక్ష్మి, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

■ ఎస్సై అజయ్ కుమార్

**నడిగూడెం, విశాలభారతి:** డ్రగ్స్, గంజాయి తదితర మత్తుపదార్ధల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని ఎస్సై జి అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9,10 వ తరగతి, విద్యార్థులకు మత్తు పదార్థాల నిర్మూలనపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని తెలిపారు. గంజాయి డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమైనవని వాటి గురించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని కోరారు. చదువుకున్న విద్యార్థులు అందరూ తాము డ్రగ్స్ కు దూరంగా ఉండటమే కాకుండా సమాజంలోని తమ కుటుంబంలోని మిగతా వారందరిని, స్నేహితులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితోపాటు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ దళిత కుటుంబాల ధర్నా

**నడిగూడెం, విశాలభారతి:** మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో సర్వే నెంబర్ 311లో ఐదు ఎకరాల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలంటూ గ్రామానికి చెందిన 30 దళిత కుటుంబాల వారు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన మొక్క శీను, మొక్క వీరభద్రం, మొక్కా నరసింహారావు లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నారని గతంలో పనిచేసిన తాసిల్దార్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేయగా విచారణ చేసి కబ్జాదారులపై జులై నెలలో కేసు నమోదు చేశారు. సదరు భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించి బోర్డు ఏర్పాటు చేశారు. నెలరోజులు అనంతరం ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకంగా మళ్లీ కబ్జాదారులు భూమిని సాగు చేస్తుండగా శుక్రవారం గ్రామానికి చెందిన 30 మంది దళిత కుటుంబాల వారు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోని భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోని భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ సరితకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తానని తాసిల్దార్ హామీ ఇవ్వడంతో 30 మంది దళిత కుటుంబాలు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కొత్తపల్లి రమేష్, తిరపయ్య నరహరి, కాంపాటి పెద్ద రాములు, కొత్తపల్లి నాగేశ్వరావు, కాంపాటి రమేష్, జానమ్మ,లక్ష్మి, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ జర్నలిస్టులకు ఆర్థిక చేయూతనివ్వాలి

■ ఏజెన్సీ మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి
■ పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాసులను తక్షణమే ఇప్పించాలి



**గూడూరు,విశాలభారతి:** ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా వార్తలు సేకరించి సమాజాభివృద్ధికి పాటుపడుతున్న ట్రైబల్ జర్నలిస్టులకు ఆర్థిక చేయూతను అందించాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ కోరారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ నివాస గృహంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ మాట్లాడుతూ.. ట్రైబల్ జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో అవస్థలు పడుతున్నారని తక్షణమే వారికి ఐటీడీఏ ద్వారా వ్యక్తిగత రుణాలు మంజూరు చేసి ఆర్థిక చేయితను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇల్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఇండ్ల స్థలాల కేటాయింపుల్లో ట్రైబల్ జర్నలిస్టులకు ప్రత్యేక ప్రాధాన్యత కేటాయించాలన్నారు. పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాసులను తక్షణమే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) జిల్లా అధ్యక్షులు తేజావత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి బోడ రాజు నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు బానోత్ నరసింహ నాయక్, భూక్య మంగీలాల్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య నరసింహ నాయక్, జిల్లా నాయకులు భూక్య మోహన్ నాయక్, లావుడియా వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర యువజన సంఘం

## నియోజకవర్గ అధ్యక్షులుగా కట్ల కుంట్ల అనిల్



**శాలిగౌరారం, విశాలభారతి:** తెలంగాణ యువజన సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గా శాలిగౌరారం మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన కట్లకుంట్ల అనిల్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు పోర్ల విప్లవ్ కుమార్ శుక్రవారం నాడు నియోజకవర్గ అధ్యక్షులుగా నియామకం పత్రం కట్లకుంట్ల అనిల్ కు అందచేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా తెలంగాణ యువజన సంఘం నిర్వహించే కార్యక్రమాలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ బాధ్యతలు నిర్వహిస్తానని అన్నారు. నన్ను నమ్మి నియోజకవర్గ అధ్యక్షులు గా నియమించినందుకు జిల్లా రాష్ట్ర అధ్యక్షులు పోర్ల విప్లవ్ కుమార్ , ఆనంతుల మధు లకు ధన్యవాదములు తెలియజేశారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించటమే ధ్యేయం

■ మరిపెడ జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్



**మరిపెడ, విశాలభారతి:** అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, ప్రజల మౌలిక వసతులు కల్పించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండటానికి సిద్ధమని మరిపెడ జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్ అన్నారు. శుక్రవారం జడ్పీ నిధులు రూ. మూడు లక్షలతో తానంచర్ల శివారులోని ప్రముఖ గంగమ్మ దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి తేజావత్ శారద మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గంగమ్మ జాతర జరుగుతుందని, ఆ సమయంలో తెలంగాణ నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని అన్నారు. భక్తులకు సౌకర్యార్థము అదే విధంగా ఈ ప్రాంతంలో కుల దైవంగా భావించే ప్రజల కోసం రూ. 3లక్షలతో సోలార్ లైట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అందువలన అందుబాటులో ఉంటూ సేవ చేయటమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు తేజావత్ రవీందర్, దిగజర్ల ముఖేష్, ఆలయ పూజారి లింగన్న, బాలాజీ, తదితరులున్నారు.




## ఘనంగా పుట్టినరోజు వేడుకలు

■ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ నేతల ఆశీస్సులు

**భద్రాచలం, విశాలభారతి:** గ్రంథాలయ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి పుల్లారావుకు ఎమ్మెల్యే క్యాంపస్ ఆఫీస్ లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పలువురు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన మామిడి పుల్లారావు పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందకరమైన విషయం అని వారు అన్నారు. చిన్నతనం నుండి ప్రజా శ్రేయసే దేయంగా పనిచేశారని అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ అవశ్యకతను గొంతెత్తి నినదించారని భద్రాచలం విద్యార్థి ఉద్యమ నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడని ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు వాదాన్ని భద్రాచలంలో వేలాదిమంది విద్యార్థులతో ఉద్యమాలు చేసిన నాయకుడని కొనియాడారు. భద్రాచలానికి యుద్ధనౌక గద్దర్ వంటి ప్రజా కళాకారులను తీసుకువచ్చి భద్రాచలంలో తనదైన ముద్ర వేసుకున్నాడని వారు అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీలో ఎంత ఎదిగిన ఒదిగి ఉంటూ అందరి మన్ననలను పొందిన మంచి నాయకుడని, మామిడి పుల్లారావు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా మామిడి పుల్లారావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నామని కాంగ్రెస్ శ్రేణులు వివరించారు పుట్టినరోజు వేడుకల్లో కొండి శెట్టి కృష్ణమూర్తి, అరికె ల్లా తిరుపతిరావు, మదారి, చాట్ల రవి, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తొర్రూరు,విశాలభారతి:** బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వెలికట్ట గ్రామంలో లక్ష్మీనరసింహ హాస్పిటల్ హన్మకొండ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస సెంటర్ మేనేజర్ వై.రమ మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అక్రమంగా ఉండి వెంటనే వైద్యుని సంప్రదించుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మహిళల ఆరోగ్య సమస్యలకు గైనకాలజిస్ట్ రావడం అభినందనీయమన్నారు. గ్రామస్తులు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రభు,కారో బార్ రమేష్ చందర్, బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ,ఎం.సరిత,గైనకాలజిస్ట్ డాక్టర్ కుతుజా, ప్రసన్న, సంతోష్,పాషా,రాకేష్ గ్రామస్తులు తదులు పాల్గొన్నారు.



## సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**తొర్రూరు, విశాలభారతి:** మండలంలోని మడిపల్లి శివారులోని సోమవరపు కుంట తండాలో శుక్రవారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు విద్యాసాగర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు రైతు రుణమాఫీ పొందిన రైతులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు,మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మెరుగు మల్లేశం గౌడ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ రెండు లక్షల రైతు రుణమాఫీని మాఫీ చేయడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసిపోతుందని, రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో ప్రతి రైతు చాలా సంతోషంగా ఉన్నారని,రైతు సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యానాయక్, బానోతు వీరన్న,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు సరిత,మంగమ్మ, తండా రైతులు తదితరులు పాల్గొన్నారు.



## భ్రవరాంభిక మల్లిఖార్జున అలయంలో అన్నదానం

**డోర్నకల్, విశాలభారతి:** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ భ్రవరాంభిక మల్లికార్జున అలయంలో శుక్రవారం మాస శివరాత్రి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ములవిరాట్టు కు పంచామృత అభిషేకం, రుద్ర అభిషేకం నిర్వహించిన అనంతరము దుగుంట్ల వెంకన్న నాగమణి దంపతుల అద్వర్యంలో భక్తులకు మాహా అన్నదానము నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొంపెల్లి సురేందర్ రెడ్డి, అల్వాల ఉపేందర్, వల్లెం వీరస్వామి, వీరభద్రం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## డబల్ బెడ్ రూమ్ ఇళ్లకై రాస్తారోకో

■ వరద బాధితుల గోడు ఆలకించమని బాధితుల విజ్ఞప్తి

**భద్రాచలం, విశాలభారతి:** వరదలు కారణంగా ముంపు ప్రాంత ప్రజలను నన్నపనేని స్కూల్లో పునరావసం ప్రభుత్వం కల్పించింది. ఈ నేపథ్యంలో మరల అందరిని తమ ప్రదేశాలకు వెళ్ళవలసిందిగా అధికారులు తెలియజేశారు. కానీ వరద బాధితులు మాకు గతం నుండి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మాట తప్పుతున్నారని తక్షణమే అధికారులు మాకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని రాస్తారోకో నిర్వహించారు. సమాచారం అందుకున్న పోలీస్ అధికారులు తక్షణమే వరద బాధితుల రాస్తారోకోని చల్లా చెదురు చేశారు. అధికారులను పిలిపిస్తామని ప్రజలకు ఇబ్బంది పెట్టొద్దని వారు కోరారు వారి మాట ప్రకారం రాస్తారోకోని ఆందోళనకారులు విరమింపచేశారు. ఎమ్మార్వో కార్యాలయం నుండి అధికారులు వచ్చి ఎవరైతే వరద బాధితులకు గురవుతునారో మీ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తక్షణమే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మీకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఇది ఈరోజు సమస్య కాదని మూడేళ్ల నుంచి ఇలాగే అధికారులు మమ్ములను నమ్మించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయలేదని ఆవేదన చెందారు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చేదాకా పునరావస కేంద్రాల వద్ద ఉంటామని తేల్చి చెప్పారు.



# అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**డోర్నకల్, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండలం ఎలమంచి తండ గ్రామపంచాయతీ లో ఎలమంచి తండా 1 అంగన్వాడి సెంటర్ నందు ఆగస్టు 1 నుంచి 8 వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు భాగంగా అంగన్వాడి సెంటర్ నందు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ టీచర్ బానోతు సరిత మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలే ముఖ్యమని పిల్లలు పుట్టిన వెంటనే గంటలోపు సాధ్యమైనంతవరకు తల్లిపాలను పట్టించే ప్రక్రియను ప్రారంభించాలని, పిల్లల ఎదుగుదల, వారి ఆరోగ్య బాగోగులు చూసుకుంటూ వారిని గుర్తించాలని సూచించారు, ఎదుగుదల తక్కువగా ఉన్న పిల్లలకు ప్రత్యేక పౌష్టిక ఆహారం తీసుకోవడం అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బాణోతు సరిత , అంగన్వాడి హెల్పర్ బానోతు శారద,నిర్మల,మౌనిక,ఉమ,మంగ్నీ,శారద, పిల్లలు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

- పేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలి
- సూర్యాపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా



**సూర్యాపేట, విశాల భారతి** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ విక్రమ్ భవన్ నుండి శంకర్ విలాస్, పిఎస్ఆర్,తాహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి ధర్నా నిర్వహించారు. అనంతరం కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ,ఇల్లు,ఇళ్ల స్థలాలు అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, కెసిఆర్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ పాలన వచ్చినా కూడా ఏడు నెలలు పూర్తయిన వాగ్దానాలు అమలుకు ఇంకా కార్యరూపం దాల్చలేదని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే చేస్తారని ఆశపడ్డారని కానీ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వ తాత్సారం వలన పేదలు ఆందోళనలో ఉన్నారని ఆయన అన్నారు. తక్షణమే రేషన్ కార్డులు,ఇల్లు, పెన్షన్స్ తదితర సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అమలు చేయకుంటే ఈనెల 8న కలెక్టరేట్ ముందు ఆగస్టు 21 చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కల్వకుర్తి విశాల భారతి** కల్వకుర్తి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని దాదాపు 12 సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడిఈ చంద్రశేఖర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 132/33 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని ఊరుకొండ, మాదారం, జకినాలపల్లి, జగబోయినపల్లి, మార్చాల, కాటన్ మిల్, కల్వకుర్తి 1, వంగూర్, వెల్దండ, సిరిసినగండ్ల, జాజాల సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని చెప్పారు. వినియోగదారులు సంస్థ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సరఫరాను వినియోగదారులకు సక్రమంగా అందించేందుకు కృషి చేస్తున్నామని ఏడీఈ చెప్పారు.



# దేశ ఆత్మగౌరవానికి ప్రతీక జాతీయ జెండా

**సూర్యాపేట, విశాలభారతి** భారతదేశ ఆత్మగౌరవానికి ప్రతీక జాతీయ జెండా అని తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు సావిత్రి బాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండా సృష్టికర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర ఉద్యమ కాలంలో మహాత్మా గాంధీ సూచన మేరకు త్రివర్ణపతాకాన్ని రూపొందించిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య అని కొనియాడారు. దేశ ప్రజలందరూ గౌరవించే జాతీయ పథకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య తెలుగు రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు దేవత కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కోడి లింగయ్య, జిల్లా కోశాధికారి పాల సైదులు తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**కల్వకుర్తి, విశాల భారతి** తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కరమని, తల్లిపాలతోనే పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని అంగన్వాడి టీచర్లు పద్మ, సుజాత, విద్యావతి, భాగ్యమ్మ లు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని వెంకటేశ్వర్ల గుడి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. బిడ్డ పుట్టిన వెంబడే వచ్చే ముర్రుపాలను గంటలోపు పిల్లలకు తాపాలని సూచించారు. తల్లిపాల వలన బిడ్డలో గుండె జబ్బులు, క్యాన్సర్, బిపి, తీవ్ర శ్వాస కోస వ్యాధులు, ఎలర్జీ, వ్యాధులు ఎదుర్కొనే రోగ నిరోధక శక్తి వస్తుందని వివరించారు. తల్లిపాలు బిడ్డకు సులభంగా జీర్ణం అవుతాయని అంగన్వాడి టీచర్లు అన్నారు.



# తల్లి పాలను మించిన దివ్య ఔషదం మరొకటి లేదు

- తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి
- డాక్టర్ లక్ష్మీప్రసన్న

**కోదాడ, విశాలభారతి:** తల్లి పాలను మించిన దివ్య ఔషదం మరొకటి లేదని, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లి పాలను త్రాగించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న తల్లులను కోరారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లి పాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లి పాల విశిష్టతను గర్భిణీ స్త్రీలకు , బాలింతలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేవలం ఆరు నెలల వరకే కాకుండా, బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు తల్లి పాలను ఇవ్వాలని, బిడ్డకు పాలు ఇవ్వటంలో తల్లి బిడ్డల మమకారం పెరుగుతుందని ఆమె అన్నారు. మహిళలకు క్యాన్సర్ రాకుండా తల్లిపాలు ఇవ్వడం ఎంతగానో దోహద పడుతుంది అని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపు మొర్రుపాలు తాగియడం బిడ్డకు అత్యవసరమని దీనివల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ కేజియా, వెంకట, నరసమ్మ, గంగ, విజయ, మంజుల, కృష్ణమూర్తి అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# బధిర విద్యార్థులకు ఇయరింగ్ హెడ్స్ పంపిణి

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట మండల పరిధిలోని కాసరబాద రోడ్డులోని అపూర్వ బదురుల అండ్ మానసిక రెసిడెన్షియల్ పాఠశాలలోని బధిర విద్యార్థులకు రూ. 4 లక్షల విలువగల ఇయరింగ్ హెడ్స్ ఆశ్రయ్ ఆకృతి సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులకు శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అబ్దుల్ రహీం, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, సంస్థ సభ్యులు జేఎన్, సాయి ప్రసాద్, అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ డి. మదనాచారి, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారి

- బిపాస్ లో జరుగుతున్న అవకతవకలపై ఏ మేర కొలిక్కొస్తుంది
- బాధ్యతలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారి మార్క్ ఉంటుందా
- అక్రమ కట్టడాలపై కొరడా జులిపించని మున్సిపల్ అధికారులు



**వనపర్తి, విశాల భారతి::** వనపర్తి మున్సిపాలిటీ అస్తవ్యస్తంగా మారింది. అందులో ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగం ఉందా లేదా అన్నట్లు కనిపిస్తుంది. గత కొన్ని నెలల క్రితం ఈ విభాగంలో పనిచేస్తున్న టిపిఓ వ్యక్తిగత పనులపై సెలవులపై వెళ్లి ఉన్నతాధికారులు కాల్స్ చేసినప్పటికీ రెస్పాన్స్ ఇచ్చే పరిస్థితులు కనిపించేవి కావు. కొన్ని నెలలుగా టౌన్ ప్లానింగ్ విభాగంలో బిపాస్ ద్వారా వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో ఉండిపోయాయి.

**ఆగని అక్రమ నిర్మాణాలు:**

మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం నీడలో కొనసాగుతుండడం వల్లే జిల్లా కేంద్రంలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. రోడ్ల విస్తరణలో కూల్చివేసిన ఇండ్లు ఇప్పటికీ సెట్ బ్యాక్ లేకుండానే నిర్మాణలు చేపడుతున్నారు. అన్నీ తెలిసిన మున్సిపల్ అధికారులు మౌనంగా ఉంటూ ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. అక్రమ నిర్మాణంలో అనుమతులు లేని సెల్లార్లు ఉన్నప్పటికీ అధికారులు అక్రమదారులపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. మున్సిపల్ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నదన్న పుర ప్రజల ఆలోచన మున్సిపల్ అధికారులు నిజం చేస్తున్నారు. అక్రమ వెంచర్లు, అక్రమ నిర్మాణాలు, భౌగోళిక అంతస్తులు, నిబంధనలను తుంగలో తొక్కుతున్న మున్సిపాలిటీ అధికారులకు పట్టని సమస్యగా వనపర్తి మున్సిపాలిటీ నిలుస్తుంది. డ్రైనేజీలపై ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అధికారులు నిద్రవస్థ వినడం లేదు. జిల్లా కేంద్రంలో ఎన్ని అక్రమ కట్టడాలు, అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు ఎన్నో, అనుమతి లేని సెల్లార్ లో కమర్షియల్ హొరాలు చేస్తున్న నిర్వాహకులపై ఇలాంటి చర్యలు తీసుకుంటారో బాధ్యతలు చేపట్టిన టిపిఓ మనోహర్ అక్రమ దారులపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారనేది వేచి చూడాలి.



# భార్యపై అనుమానంతో ఉరివేసుకొని భర్త ఆత్మహత్య

**భీమదేవరపల్లి, విశాల భారతి** భార్యపై అనుమానంతో భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని మల్లారం గ్రామంలో గురువారం చోటుచేస్తుంది. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు కథనం మేరకు మల్లారం గ్రామానికి చెందిన రాజుకు 8 ఏళ్ల క్రితం రవళితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్యపై అనుమానంతో భర్త రాజు మద్యానికి బానిసయ్యాడు. భార్య రవళి కొత్తకొండ గ్రామానికి చిట్టీ కట్టానికి వెళ్లగా భర్త రాజు రవళిని అనుమానించి కొట్టాడు. దింతో రవళి పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్ళింది. అత్తారింటికి రావాలని భర్త పలుమార్లు ఫోను చేసిన పట్టించుకోకపోవడంతో రాజు గురువారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తల్లి లింగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపాడు.

# బిసి కులాల గణన చేపట్టాలి

- ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్



**పాలకీడు, విశాలభారతి:** నరేంద్రమోదీ ప్రభుత్వం జనగణనలో కుల గణన చేపట్టి పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టేలా చర్యలు తీసుకోవాలని, బి.సి.హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్ లో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన తరగతి వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువ శాతం ఉన్నారని,జనాభాలో వారి నిష్పత్తికి తగిన ప్రయోజనాలు అందక నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానమైన వాటా ఇవ్వాలని అన్నారు.విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడానికి అభ్యంతరాలు ఏమిటో చెప్పాలని కేంద్రాన్ని ప్రశ్నించారు.ఎస్సి ఎస్టీ ల మాదిరిగానే చట్ట సభల్లో బిసి లకు రిజర్వేషన్లు కల్పించాలని,కులాల వారిగా జనాభా లెక్కలు లేక పోవడం వల్ల బిసిల సంక్షేమం వారి అభివృద్ధి కోసం ఉద్దేశించిన పథకాల అమలు కూడా సరిగ్గా జరగలేదని అన్నారు. బిసి కుల గణన కోసం హక్కుల సాధన కోసం పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా భవిష్యత్ లో బలమైన బిసి ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు.



# ఎస్సీ రిజర్వేషన్ కోసం అలుపెరుగని పోరాటం

**కోదాడ, విశాలభారతి:** ఎస్సీ రిజర్వేషన్ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ జర్నలిస్టులు విశేషమైన కృషి చేశారని కోదాడ మాదిగ జర్నలిస్టులు పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ కోదాడ పట్టణంలో వేంకటేశ్వర థియేటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి, మందక్రిష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాదిగ జర్నలిస్టుల కోదాడ నియోజవర్గ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంజీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పిడమర్తి గాంధీ, జిల్లా నాయకులు పడిశాల రఘు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడతూ గత 30 సంవత్సరాల నుంచి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ రిజర్వేషన్ కోసం పోరాడిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం అమరులైన మాదిగలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకొని వారికి నివాళులు అర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మాదిగ కుటుంబం పై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ జర్నలిస్టులు అందరూ ఎంతో కీలకపాత్ర వహించారని, త్వరలోనే కోదాడలో విజయోత్సవ మహాసభ నిర్వహిస్తామని ఎంజీఎఫ్ నాయకులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీమ శేఖర్, బుచ్చి రాములు, ఏపూరి సునీల్, పాల్గొన్నారు.



# ఇంటింటా ఇన్నోవేటర్ వేదికగా నూతన ఆలోచనలకు ఆహ్వానం

- వయసు, విద్యతో సంబంధం లేదు
- ఏదైనా సమస్యకు పరిష్కారం చూపించాలి

**సూర్యాపేట, విశాలభారతి** తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా వాక్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జే. కృష్ణయ్య పాల్గొన్నారు. నూతన ఆవిష్కరణలపై అవగాహన కల్పిస్తూ సూర్యాపేట 60 ఫీట్ రోడ్ లో వున్నా శ్రీ నారాయణ జూనియర్ కళాశాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతీ ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది దాన్ని వెలికితీయడమే ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మని తెలిపారు. వయసు విద్యతో సంబంధం లేకుండా ఇందులో సామాన్య గృహిణి నుంచి అన్నదాతలు, విద్యావేత్తలు, వ్యాపారులు, ఉద్యోగులు, మెకానిక్ లు, మహిళలు, పాఠశాల, కళాశాల విద్యార్థులతో పాటు ఎవరైనా పాల్గొనవచ్చని, వారు తయారు చేసే ఆవిష్కరణ ఏదైనా ఒక సమస్యలకు పరిష్కారం చూపేలా ఉండాలని పేర్కొన్నారు. 9100678543 అనే వాట్సాప్ నెంబర్ కి మెసేజ్ ద్వారా మీ ఆవిష్కరణల వివరాలను ఆగష్టు 10 వ తేది లోపు పంపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జె. కృష్ణయ్య, క్వాలిటీ ఎడ్యుకేషన్ కంట్రోలర్ ఆఫీసర్ జనార్ధన్ , ఇ డిస్ట్రిక్ట్ మేనేజర్ గఫార్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. యాదయ్య, ఎన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి హెచ్ కృష్ణ ,ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్, జిల్లా ఇన్నోవేటివ్ కోఆర్డినేటర్ రాజు, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దోమల నివారణ పై పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

**వనపర్తి, విశాల భారతి::** గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమం సందర్భంగా పెద్దమందడి మండలంలోని జగత్ పల్లి, మనిగిల్ల, గట్లఖానా పూర్ గ్రామాల్లో పర్యటించి డ్రై డే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల పై ప్రజలకు గ్రామ సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం గట్లఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

# స్వచ్ఛదనం పచ్చదనం పకడ్బందీగా నిర్వహించాలి





**వనపర్తి, విశాల భారతి::** ఆగష్టు 5 నుండి 9 వరకు వనపర్తి జిల్లాలో జరిగే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఒ సి లోని సమావేశ మందిరంలో కార్యక్రమ అమలు పై మండల ప్రత్యేక అధికారులు , మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓలు, ఎంపీఒ లతో సమావేశం నిర్వహించి విధి విధానాలు తెలియజేశారు. ప్రతి గ్రామము పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడే విధంగా చేయడానికి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించింది అన్నారు.ఆగష్టు 5వ తేదీన ప్రారంభ రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు, యువతను భాగస్వాములను చేస్తూ ఒక ర్యాలీ నిర్వహించి శ్రమదానం చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల కేంద్రంలో ఒక గోడ పై స్వచ్ఛదనం పచ్చదనం ప్రతిబింబించే విధంగా చిత్రలేఖనం చేయించాలి.

**ఆగష్టు 6 నాడు తాగు నీటి పై కార్యక్రమం:**
గ్రామంలోని అన్ని తాగు నీటి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించాలి. నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలి. చెరువు కట్టల పొడవునా మొక్కలు నాటించాలి. సాముహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించాలి. 300 గజాలు ఆపైన స్థలంలో నిర్మించిన గృహాలకు ఇంకుడు గుంతలు ఉన్నాయా అని పనిచేస్తున్నాయా లేదా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి.

**ఆగష్టు 7న మురుగు కాలువలు శుభ్రం:**
గ్రామం, మున్సిపాలిటీల్లో ఉన్న మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల్లో నిలువ నీరు లేకుండా చేయించాలి. ఒకవేళ నీరు తొలగించలేని పక్షంలో ఆయిల్ బాల్ వేయడం, గంబుజియ చేపలు వదలడం వంటివి చేయాలి.

**ఆగష్టు 8నాడు ఆరోగ్య దినోత్సవం:**
ఆరోగ్య రీత్యా సీజనల్ వ్యాధుల పై పాఠశాలల్లో, కళాశాలల్లో గ్రామ పంచాయతీలో అవగాహన కల్పించాలి. దోమల వల్ల వచ్చే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధులు ఏ విధంగా వ్యాప్తి చెందుతాయి అనేది చర్చించాలి. వీధి కుక్కలను నియంత్రించడానికి పశు వైద్యుల ద్వారా కుక్కలకు సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించాలి.

**ఆగష్టు 9న డ్రై డే, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ:**
ప్రభుత్వ భవనాల పరిసరాలు శుభ్రం చేయించడం, పాడుబడిన ఇళ్ళు, రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టాలి. ఈ కార్యక్రమాల నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు , ఎంపీఓ లు పాల్గొన్నారు.



## పెద్ద నాగారంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలు

- **మినీ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి**

**నరసింహులపేట, విశాలభారతి:** పెద్ద నాగారం గ్రామంలో ఏపీ గ్రామీణ వికాస బ్యాంక్ దంతాలపల్లి శాఖ ఆధ్వర్యంలో పెద్ద నాగారం గ్రామంలో మిని బ్యాంక్ ను ప్రారంభించడం జరిగింది.సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి పాస్ బుక్ ప్రింటర్ ను ఏపీజీవిబి మేనేజర్ మంగేష్ ప్రారంభించారు. గ్రామ బ్యాంక్ ఖాతాదారులు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐరిక్స్ వరంగల్ జిల్లా మేనేజర్ పసునూరి శోభన్ బాబు, ఛానల్ మెజర్ రంజిత్ , సి ఎస్ పి వి వెంకన్న పాల్గొన్నారు.



## పోషణ అభియాన్‌లో భాగంగా తల్లిపాల వారోత్సవాలు

**కోదాడ, విశాలభారతి:** పోషణ అభియాన్ లో భాగంగా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తమ్మరబండపాలెం గ్రామం నందు అంగన్వాడి మొదటి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ డి రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీనిలో భాగంగా తల్లి పాలు మొట్టమొదటిగా వచ్చే ముర్రు తల్లి పాలను బిడ్డకు పట్టించడం వల్ల జరిగే లాభాలు గర్భిణీలకు బాలింతలకు వివరించారు. కేవలం 6 నెలలు తల్లిపాలు మాత్రమే బిడ్డకు పట్టించడం ఆరు నెలల తరువాత అదనపు ఆహారంతో పాటు బిడ్డకు పెట్టుకుంటూ రెండు సంవత్సరాలు వచ్చేంతవరకు తల్లిపాలును కొనసాగించాలి. బరువు తక్కువగా విన్న పిల్లలను గుర్తించి పిల్లల బరువులు తీసి తక్కువ బరువును సామ్యంగా గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామములోని అంగన్వాడీ టీచర్స్ వెంకటరమణ, లాల్ బి, జాన్ బీ, రమ, తల్లులు, ఆశలు, ఏఎన్ఎం రజియా తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**భీమదేవరపల్లి విశాల భారతి** గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, మొక్కలు నాటి, పెంచేందుకు ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనంపచ్చదనం ప్రత్యేక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. 5న పెద్దఎత్తున గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రారంభోత్స వాన్ని జరపాలన్నారు.6న తాగునీటిసరఫరా, ఇంకుడు గుంతల నిర్మా ణం, 7న మురుగుకాలువలు నీటినిలువ ప్రాంతాలను శుభ్రంచేసి గుంతలను పూడ్చడం, 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధికుక్కల దాడుల నివా రణచేపట్టడం, 9న డ్రైడే, ప్రభుత్వ కార్యాలయాల శుభ్రం చేయడంవంటి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వీరేశం ఎంపీవో నాగరాజు మండల అధికారులు పాల్గొన్నారు.



## జంగా రాఘవరెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

- **పెద్ది కృష్ణ మూర్తి గౌడ్**

**దేవరుప్పుల, విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిసుజాత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ శుక్రవారం హన్మకొండలోని వారి ఇంటికి వెళ్ళి దంపతులిద్దరిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందజేసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ జాకీర్ హుస్సేన్, మహ్మద్ షబ్బీర్, మాసంపెల్లి మహేందర్,కాశగాని యాదగిరి,రెడ్డి రాజుల రమేష్,రుద్రోజ్ చారి,ఉప్పుల అనిల్, సుడిగేల నరేష్,కౌడగాని సోమనర్సయ్య,తోటకూరి మహేష్,లొడంగి రాజు,చింత శ్రీకాంత్,చింత నిఖిల్,తదితరులున్నారు.



## ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకువస్తాం

- **ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి పూర్వవైభవం కల్పించేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. జేఏసీ నాయకుల వినతి మేరకు స్పందించిన ఎమ్మెల్యే సింగరేణి సి& ఎండి బలరాం నాయక్ను ఫోన్లో సంప్రదించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏరియా ఆసుపత్రిని రేపు చీఫ్ మెడికల్ ఆఫీసర్ సి ఎం ఓ సందర్శించనున్నట్లు తెలిపారు. వారితో ఆసుపత్రి యథావిధిగా కొనసాగించేందుకు మాట్లాడి కృషి చేద్దామన్నారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ , వినతి పత్రం అందించిన వెంటనే ఎమ్మెల్యే స్పందించాలని వారికి తమ కృతజ్ఞతలు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు సిద్ధంశెట్టి రాజమౌళి, గెల్లి రాజారాం యాదవ్, మొహమ్మద్ అబ్జల్ ఏఐటీయూసీ నాయకులు టిఎన్టియుసి నాయకులు, ఐ ఎఫ్ టి యు నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## సింగరాజు పల్లిలో అంతర్జాతీయ తల్లిపాల దినోత్సవం

**దేవరుప్పుల విశాల భారతి** ఆగస్టు 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించే అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పల్లె దావఖానలో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సృజన మాట్లాడుతూ, తల్లిపాల సంస్కృతిని రక్షించుకుందాం,అని తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే ఒక గంటలోపు శిశువుకు తల్లిపాలు పట్టించాలన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని ఆ తర్వాత అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు అందించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం జెస్సిక,అంగన్వాడి ఉపాధ్యాయులు, కొమ్ము మంగ, చింతల శ్రీలత,ఆశా కార్యకర్త శారద, అంగన్వాడి ఆయాలు, తల్లులు, గర్భిణీలు బాలింతలు కిషోర్ బాలికలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక విజయం

**దేవరుప్పుల విశాల భారతి** ఎస్సి వర్గీకరణలో సుప్రీమ్ కోర్టు వర్గీకరణకు పచ్చ జెండా ఊపింది. ఎస్సి వర్గీకరణను సమర్థిస్తూ చీఫ్ జస్టిస్ డివై.చంద్ర చూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం చారిత్రక తీర్పు ఇచ్చింది. అందులో భాగంగానే దేవరుప్పుల మండల కేంద్రంలోని మాదిగలు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్,మాన్యశ్రీ మంద క్రిష్ణ మాదిగల చిత్ర పటానికి బిఆర్ఎస్ పార్టీ ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య, జేరిపోతుల సాయిలు, మేడ సోమనర్సయ్య, కత్తుల సుధాకర్ ,భాషిపాక సోమయ్య, చింత యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.





## డిండి ఎత్తిపోతల పథకం వెంటనే ఆమోదించాలి

**మునుగోడు, విశాల భారతి** సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నల్లగొండ జిల్లాలో చామ పీడిత ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్ రిజర్వాయర్ పనులు నిధుల కేటాయింపు విషయములో నిర్లక్ష్యం చేస్తే , ప్రజల నుండి తిరుగుబాటు ఎదురుకోవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు.వెంటనే ముఖ్యమంత్రి ప్రాజెక్టు పూర్తి చేయడానికి కావలసిన నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న నల్లగొండలో ప్రాజెక్టుపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సులో మునుగోడు దేవరకొండ ప్రాంతంలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## యూత్ ఎన్నికలలో పులిగిల్ల వెంకన్నను గెలిపించాలి

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎంయన్ఆర్ గార్డెన్లో దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ముఖ్య నాయకుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజష్‌నాయక్ మాట్లాడుతూ రేపు జరగబోయే యూత్ ఎన్నికలలో దేవరుప్పుల మండలం నుండి నామినేషన్ వేసిన పులిగిల్ల వెంకన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని, అదేవిధంగా ఓటు వేసే విధానం గురించి ,మొబైల్లో విత్ ఐక్ అనే యాప్ ను ఇన్స్టాల్ చేసుకుని తగు నిబంధనలు అనుసరిస్తూ తప్పులు చేయకుండా ఓటును వేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కసారపు ధర్మారెడ్డి,మండల నాయకులు ఉప్పల సురేష్ బాబు,తోటకూరి పాండు,పులిగిల్ల వెంకన్న,ముసిగుంపుల నరేష్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు,బీసీ సేల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, మైనార్టీసెల్ అధ్యక్షుడు గులాం రసూల్, తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం

**చింతపల్లి, విశాల భారతి** దైవ సంకల్పం లేకుంటే ఏ వ్యక్తి మానవ సమాజంలో మనుగడ పొందలేడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్మాన్ గాట్ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ నల్ల సుమిత రఘుమరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాదులోని తన నివాసంలో చింతపల్లి మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లి గ్రామ ప్రజలు,దేవాలయ కమిటీ సభ్యులు వారిని కలుసుకొని గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయం గుడి నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఇటీవల వారిని కోరారు. దీంతో శుక్రవారం వారికి 10 లక్షల రూపాయలను వారు ఆలయ కమిటీ నిర్మాణ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ దేవాలయం పూర్తి అయ్యేంతవరకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారు పేర్కొన్నారు. అదే విధంగా గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. మల్లారెడ్డి పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచేందుకు గ్రామానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి దేవాలయ నిర్మాణాభివృద్ధికి సహకరిస్తున్న నల్ల రాఘుమరెడ్డి కుటుంబానికి గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహక సభ్యులు,గ్రామ ప పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






## నిరుద్యోగుల పాలిట వరం..జాబ్ క్యాలెండర్

- **ఓయూలో రేవంత్ రెడ్డి పాలాభిషేకం**
- **చనాగని దయాకర్**

**సికింద్రాబాద్, విశాలభారతి :** జాబ్ క్యాలండర్ తో నిరుద్యోగుల పాలిటీ వరం అని టీపీసీసీ అధికార ప్రతినిధి చనాగని దయాకర్ అన్నారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట దయాకర్ ఆధ్వర్యంలో స్వీట్స్ పంపిణి చేశారు.32 ఏండ్ల లో ఎక్కడ లేని విధంగా జాబ్ క్యాలండర్ విడుదల చేయడం నిరుద్యోగులకు తెలంగాణ లో ఉద్యోగ అవకాశాలు యూపీఎస్సీ తరహాలో రాష్ట ప్రభుత్వంఆలోచన చేయడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు అవుతున్నా 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షపాతి అన్నారు. 10 ఏళ్ళు పాలించిన BRS పాలకులు డీఎస్సీ ని భర్తీ చేయలేదు అన్నారు.ప్రభుత్వం ఏర్పడగానే 11 వేల డీఎస్సీ పోస్టుల కు పరీక్ష నిర్వహిందని కేటీఆర్ నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతికత లేదు అన్నారు. రాష్ట ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా లక్షలాదిమంది నిరుద్యోగ యువత కు సాంకేతిక రంగాల్లో ఉపాది అవకాశాలు పెరుగుతాయమని అన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వ బడులకు మోక్షం లభించదని , ప్రభుత్వ విద్యకు పెద్ద పీఠ వేసిందని పది ఏళ్లలో ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు, నియామకాలు లేకుండా చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట ప్రభుత్వం అసంబ్లీ బడ్జెట్ 500 కోట్లు యూనివర్సిటీ ల అభివృద్ధి కై కేటహించడం మంచి పరిణానామమం అన్నారు. తెలంగాణ లో ఉన్న నిరుద్యోగులు 30 లక్షల మంది రాష్ట ప్రభుత్వం తీసుకున్న జాబ్ క్యాలండర్ ను ప్రతి ఒక్కరూ స్వాగతించాలని అన్నారు.ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు ముఖ్యమంత్రి కి , రాష్ట ప్రభుత్వానికి కృతజ్ఞత చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ ఓయూ అధ్యక్షుడు మెడ శ్రీను ,వినయ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, సతీష్ యాదవ్, శేఖర్ చికుళ్ల, గణేష్, భార్గవ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# 'సరిపోదా శనివారం' నుంచి యాక్షన్ పోస్టర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. రీసెంట్ గా రిలీజైన నాట్ ఏ టీజర్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే సినిమాలోని ఇంపార్టెంట్ క్యారెక్టర్స్ ని పరిచయం చేస్తూ రిలీజ్ పోస్టర్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా సరిపోదా శనివారం మేకర్స్ ఓ బ్రాండ్ న్యూ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ నాని పవర్ ప్యాక్డ్ లుక్ లో ఆదరగొట్టారు. రగ్గడ్ లో లుక్ లో చేతిలో వెపన్ పట్టుకుని పవర్ ఫుల్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్ లో కనిపించారు. మూవీలో హైఆక్టేవ్ యాక్షన్ వుండబోతోందని ఈ పోస్టర్ చూస్తే అర్ధమౌతోంది.



# 2025కి విజయ్ దేవరకొండ "VD12"

అభిమానులు రౌడీ అని అభిమానంతో పిలుచుకొనే విజయ్ దేవరకొండ, తన అద్భుతమైన నటనా నైపుణ్యంతో స్టార్‌గా ఎదగడమే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రేక్షకులకు చేరువయ్యారు. విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా ప్రేక్షకుల దృష్టి ఉంటుంది. అలాంటి విజయ్, 'మళ్ళీరావా', 'జెర్సీ' చిత్రాలతో ఆకట్టుకున్న దర్శకుడు, జాతీయ అవార్డు విజేత గౌతమ్ తిన్ననూరితో చేతులు కలిపారు. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రంతో అందరినీ థ్రిల్ చేయడానికి సిద్ధమవుతున్నారు. 'VD12' అనే వర్కింగ్ టైటిల్ తో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కలయికలో వస్తున్న మొదటి సినిమా కావడంతో 'VD12' పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ చిత్రాన్ని అద్భుతంగా మలుస్తున్నారు. థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడమే లక్ష్యంగా, ఎక్కడా రాజీ పడకుండా ఎంతో శ్రద్ధతో, అవిశ్రాంతంగా పని చేస్తోంది చిత్ర బృందం. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ శ్రీలంకలోని సుందరమైన ప్రదేశాల్లో జరిగింది. ఇప్పటిదాకా 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. ఈ క్రమంలో చిత్ర విడుదల తేదీని ప్రకటించారు నిర్మాతలు. 2025, మార్చి 28వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఈ ఆగస్టులో ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.




# 4న వైజాగ్‌లో 'డబుల్ ఇస్మార్ట్' ట్రైలర్ లాంచ్

మెంటల్ మాస్ మ్యాడ్‌నెస్‌ను చూడటానికి సిద్ధంగా ఉండండి, ఉస్తాద్ రామ్ పోతినేని, డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ మోస్ట్ ఎవెయిటింగ్ హైబడ్జెట్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ థియేట్రికల్ ట్రైలర్ ఆగస్ట్ 4న విడుదల కానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వైజాగ్‌లోని గురజాడ కళాక్షేత్రంలో జరగనుంది. టీజర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో ట్రైలర్ పై ఎక్సయిట్మెంట్ నెక్స్ట్ లెవల్ లో చేరుకుంది. ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా, మూవీకి మరింత బజ్ ని క్రియేట్ చేస్తోందని ప్రామిస్ చేయనుంది. డబుల్ ఇస్మార్ట్‌ను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మించారు. ఈ చిత్రంలో సంజయ్ దత్, కావ్యా థాపర్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం మణిశర్మ అందించగా, డీవోపీగా సామ్ కె నాయుడు, జియాని జియానెలీ పని చేస్తున్నారు.

# కార్తి 'సర్దార్ 2' లో మాళవిక మోహన్

హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటీవలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో ప్రారంభమైయింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ నిర్మించనుంది. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో బ్యూటీఫుల్ అండ్ ట్యాలెంటెడ్ మాళవిక మోహన్ హీరోయిన్ గా నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కుతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్.





# 9న "తుఫాన్"గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "తుఫాన్". ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ లో "తుఫాన్" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. "తుఫాన్" సినిమా శ్రీ సిరి సాయి సినిమాస్ ద్వారా ఆగస్టు 9న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రీసెంట్ గా ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన స్నీక్ పీక్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఆడియన్స్ కు కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది "తుఫాన్" మూవీ.

# భారీ యాక్షన్ థ్రిల్లర్ 'వేద' ట్రైలర్ విడుదల



జాన్ అబ్రహం, శర్వారి ప్రధాన పాత్రధారులుగా నిఖిల్ అద్వానీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ థ్రిల్లర్ 'వేద'. జీ స్టూడియోస్, ఎమ్మాయ్ ఎంటర్‌టైన్‌మెంట్, జె.ఎ.ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై రూపొందిన ఈ చిత్రం ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్ట్ 15న విడుదలవుతుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. 'వేద' అనే అమ్మాయి జీవితాన్ని తెలియజేసే చిత్రమే ఇది. న్యాయం కోసం ఆమె చేసే పోరాటాన్ని చూపించే సినిమా ఇది. మనిషి అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదు అని చెప్పే ధృఢమైన మనస్తత్వాన్ని, ఎదురు తిరిగి పోరాడే తత్వాన్ని ఈ కథ ద్వారా తెలియచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయాణంలో వేదకు తోడుగా, రక్షణ కవచంగా ఓ మాజీ సైనికుడు నిలబడ్డాడు. అతని అండతో ఆమె ఎంత వరకు పోరాడిందో తెలియజెప్పే కథాంశమే ఈ మూవీ. 'వేద' ట్రైలర్ చూస్తుంటే రోమాలు నిక్కబొడిచేంత యాక్షన్ సన్నివేశాలున్నాయని అర్థమవుతుంది. సినిమాలో హై యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. న్యాయం కోసం ప్రమాదకరమైన మార్గంలోకి వేద అనే అమ్మాయి ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు ఆమెకు ఎదురయ్యే సవాళ్లను సినిమా మనకు ఆవిష్కరించే ప్రయత్నం చేస్తుంది. బాలీవుడ్ స్టార్ జాన్ అబ్రహం పేరు వినగానే మనకు ఆయన పోషించిన అద్భుతమైన యాక్షన్ పాత్రలు గుర్తుకు వస్తాయి. ఈ చిత్రంతో మరోసారి ఆయన తనదైన పంథాలో మెప్పించారని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. "వేద' లాంటి సినిమాలో భాగం కావటం నాకెంతో ఎగ్జయిటింగ్‌గా అనిపిస్తోంది. మంచి వైపు నిలబడాలని, పోరాటం చేయాలనే అందరినీ ప్రేరేపించే కథాంశంతో సినిమా తెరకెక్కింది ' అన్నారు జాన్ అబ్రహం. చిత్ర దర్శకుడు నిఖిల్ అద్వానీ మాట్లాడుతూ "సినిమా అంటే కేవలం వినోదాన్ని అందించే మాధ్యమం మాత్రమే కాదు. మంచి సందేశాన్ని కూడా అందిస్తుందని నేను నమ్ముతాను. రేపు వేద సినిమా చూసిన తర్వాత చాలా మంచి ప్రేక్షకులకు మనసుల్లో గుర్తుండిపోతుందని గట్టిగా విశ్వస్తున్నాను" అన్నారు. ఉమేష్ కె.ఆర్.బన్సాల్, సీబీఓ, జీస్టూడియోస్ మాట్లాడుతూ "వేద' అనేది బలమైన పాత్రలతో కూడిన శక్తివంతమైన కథ. ప్రేక్షకుల మనసులకు హత్తుకునే సినిమా అవుతుందని నమ్ముతున్నాం" అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.